



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
నవంబర్ 21, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## రాష్ట్రాన్ని అభివృద్ధి చేయొద్దా?

నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వొద్దా?.. మీరు ప్రాజెక్టులు ఎలా కట్టారు?

కొడంగల్‌పై ఇంత కక్ష ఎందుకు?.. కలెక్టర్‌పై దాడులు చేయిస్తారా?

కుట్రలు చేస్తే ఊచలు లెక్కబెట్టిస్తాం.. కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజం

'కాళేశ్వరం' నీళ్లు రాకుండానే 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండించారు

వేములవాడలో ప్రజాపాలన విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి



కరీంనగర్, నవంబరు 20 : "రాష్ట్రంలో భూసేకరణ చేయడం నేరమా? పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ చేయొద్దా? నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వొద్దా? పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? భూసేకరణ చేయకుండా మీరు ప్రాజెక్టుల నిర్మాణం ఎలా చేపట్టారు?" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏటా లక్షా 10 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సు చదివి బయటకు వస్తున్నారని, వారికి ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దా? అని అన్నారు. బుధవారం పలువురు మంత్రులతో కలిసి వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని సీఎం రేవంత్ దర్శించుకున్నారు. సుమారు 1000 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో మాట్లాడారు. "పదేళ్ల మీ హయాంలో

(మిగతా 2వ పేజీలో)

## సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలులేని రోడ్లు : చంద్రబాబు

వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను తయారుచేస్తామని చెప్పారు. రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు. ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచర్ తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని చంద్రబాబు చెప్పారు. రూ. 65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందని తెలిపారు. ఈ బయోగ్యాస్ తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో దారుణాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేరాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని... దోషులకు శిక్ష విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 101 అన్న క్యాంటీన్లు ఉన్నాయని... భవిష్యత్తులో మరిన్ని క్యాంటీన్లను ప్రారంభిస్తామని చంద్రబాబు చెప్పారు. బుక్ చేసుకున్న వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. విజయవాడ వరదల సమయంలో రూ. 500 కోట్ల విరాళాలు వచ్చాయని... తమ ప్రభుత్వంపై నమ్మకంతో దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని చెప్పారు.



రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామన్న చంద్రబాబు

రూ. 75 వేల కోట్లతో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని వెల్లడి

అన్న క్యాంటీన్ల సంఖ్యను పెంచుతామన్న సీఎం



### తెలంగాణ కాలకేయుడిలా మారిన రేవంత్

కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం: బీఆర్ఎస్ నేతలు

ధర్నా అంటే ధైర్యం సరిపోవడం లేదా రేవంత్?: కేటీఆర్



### టీటీడీ బోర్డు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

హిందూ ఆలయాల్లో అన్యమత

ఉద్యోగుల వల్లే భేదాభిప్రాయాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



### మోదీకి సాధ్యం కాని పని.. మేం చేసి చూపిస్తున్నాం!

తెలంగాణలో మరో 3 వారాల్లో కులగణన పూర్తి: రాహుల్ గాంధీ




## మళ్లీ మహాయుతి!

మహారాష్ట్ర బీజేపీ కూటమిదే..

జార్ఖండ్‌లోనూ ఎన్డీఏకే మొగ్గు

అత్యధిక ఎగ్జిట్ పోల్స్ వెల్లడి..

శనివారం రానున్న ఫలితాలు

న్యూఢిల్లీ: బీజేపీ సారథ్యంలోని మహాయుతి కూటమి మహారాష్ట్రలో అధికారం నిలుపుకోనుందని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. జార్ఖండ్‌లో కూడా ఎన్డీఏ కూటమిదే పై చేయని తేల్చాయి. రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం సాయంత్రం ముగిసింది. ఆ వెంటనే ఆ రాష్ట్రాల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్)లతో కూడిన మహాయుతి విజయం ఖాయమని దాదాపుగా అన్ని సంస్థలూ అంచనా వేశాయి. కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ)లతో కూడిన విపక్ష మహా వికాస్ అఘాడీ ఓటమి చవిచూడనున్నట్టు చెప్పాయి. ఒక్క లోక్‌పోల్ మాత్రమే ఎంవీఏ గెలుస్తుందని పేర్కొంది. 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఆ కూటమికి 150కి పైగా స్థానాలు

(మిగతా 2వ పేజీలో)

## మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా: జగన్



తల్లి, చెల్లి పేరుతో రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం

చంద్రబాబు ఎప్పుడైనా తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని ప్రశ్న

తల్లిదండ్రులకు కనీసం 2 పూటలు భోజనం పెట్టాడా? అన్న జగన్

మా కుటుంబంలో విభేదాలు ఉన్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా... తల్లి, చెల్లి పేరుతో రాజకీయం ఎందుకు చేస్తున్నారు? అని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... తన సోదరి షర్మిలపై బాలకృష్ణ తప్పుడు ప్రచారం చేయించలేదా? అని ప్రశ్నించారు. ఐటీడీపీ పేరుతో తన కుటుంబంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనపై, తన తల్లిపై, తన చెల్లిపై అసభ్య పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్రా రవీందర్ రెడ్డి పేరుతో ఫేక్ ఐడీ క్రియేట్ చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబూ... నీ తల్లిదండ్రులెవరో ప్రజలకు చూపించావా?**

చంద్రబాబు ఎప్పుడైనా తన తల్లిదండ్రులను ప్రజలకు చూపించాడా? అని జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మానవతా విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రాజకీయంగా ఎదిగిన తర్వాత ఆయన తన తల్లిదండ్రులతో కలిసి ఉన్నారా? కనీసం వారికి రెండు పూటలు భోజనం పెట్టి వారిని సంతోషంగా ఇంటికి పంపించారా? వారు చనిపోతే కనీసం తలకొరివి పెట్టాడా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఏమైనా చేస్తాడని, ఏ గడ్డి అయినా తింటాడని, ఏ అబద్ధమైనా

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ కాలకేయుడిలా మారిన రేవంత్

### కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం: బీఆర్ఎస్ నేతలు

### ధర్నా అంటే ధైర్యం సరిపోవడం లేదా రేవంత్?: కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 20 : తెలంగాణకు రేవంత్‌రెడ్డి కాలకేయుడిలా మారారని, బాహుబలి లాంటి కేసీఆర్ చేతిలో రేవంత్ రాజకీయ జీవితం పరిసమాప్తం కావడం ఖాయమని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, జోగురామన్న తదితరులు మీడియాతో మాట్లాడారు. ప్రాణాలకు తెగించి పోరాడి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ మొక్కకాదు.. మహావృక్షమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం టీఆర్ఎసతోనే మొదలైందని, అప్పుడు కేసీఆర్‌ను పొగుడుతూ ప్రకటనలు చేసిన రేవంత్ ఇప్పుడు నోటికొచ్చినట్లు తిట్టడం సరికాదన్నారు. కాగా, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేప దతామంటే సీఎం రేవంత్‌రెడ్డికి ధైర్యం సరిపోవడం లేదా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఎక్స్‌వేదికగా ప్రశ్నించారు. మహబూబాబాద్‌లో మహాధర్నాకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదు? చిట్టినాయుడూ అంటూ కేటీఆర్ నిలదీశారు.

## మోదీకి సాధ్యం కాని పని.. మేం చేసి చూపిస్తున్నాం!

### తెలంగాణలో మరో 3 వారాల్లో కులగణన పూర్తి: రాహుల్

న్యూఢిల్లీ, నవంబరు 20: ప్రధాని మోదీ గత మూడేళ్లలో చేయలేని కులగణనను తెలంగాణలోని తమ ప్రభుత్వం మరో మూడు వారాల్లో పూర్తి చేయనుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. 'తెలంగాణలో మా ప్రభుత్వం ఇప్పటికే 70 శాతానికిపైగా కులగణనను పూర్తి చేసింది. విధానాల రూపకల్పనలో, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయటంలో ఆ సమాచారాన్ని వినియోగిస్తాం' అని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎక్స్‌లో రాహుల్ హిందీలో ఓ పోస్ట్ పెట్టారు. వచ్చే కొన్ని దశాబ్దాల కాలంలో సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించటానికి అవసరమైన అత్యంత ముఖ్యమైన చర్యల్లో కులగణన మొట్టమొదటిదని రాహుల్ స్పష్టం చేశారు. అందువల్లే దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన జరగాలని తాను పదేపదే డిమాండ్ చేస్తున్నానన్నారు. 'తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి దారి చూపింది. జాతీయస్థాయిలోనూ కులగణన జరిగేలా చర్యలు తీసుకుంటాం' అని రాహుల్ పేర్కొన్నారు.

## టీటీడీ బోర్డు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

### హిందూ ఆలయాల్లో అన్యమత

### ఉద్యోగుల వల్లే భేదాభిప్రాయాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

తిరుమల, నవంబరు 20 : హిందూ దేవాలయాల్లో అన్యమత ఉద్యోగులు ఉండడం వల్లే అభిప్రాయ భేదాలు వస్తున్నాయని, వారిని ఇతర శాఖల్లో పంపడమే మంచిదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డితో కలిసి బుధవారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఏర్పాటైన టీటీడీ బోర్డు.. తొలి సమావేశంలోనే కొన్ని సానుకూల, అద్భుతమైన నిర్ణయాలను తీసుకుందని ప్రశంసించారు. ఏ మతం వారైనా వారి వారి మత విశ్వాసాలున్న ప్రాంగణంలో పని చేస్తేనే బాగుంటుందని అన్నారు. స్థానికులకు శ్రీవారి దర్శనాన్ని తిరిగి ప్రారంభించడం కూడా మంచి విషయమన్నారు. టూరిజం టికెట్ల రద్దు నిర్ణయంపై స్పందిస్తూ.. ఈ టికెట్లు దుర్వినియోగమైనట్లు తెలిసిందన్నారు. తిరుమల పర్యాటక ప్రాంతం కాదని, హిందూ దేవతలపై విశ్వాసం ఉన్న వారే రావాలని ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

## మళ్లీ మహాయుతి!

వస్తాయని, మహాయుతి 130 లోపే సాధిస్తుందని అంచనా వేసింది. జార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగ్గా మహారాష్ట్రలో బుధవారం ఒకే విడతలో ముగియడం తెలిసిందే. రెండు రాష్ట్రాల్లోనూ శనివారం ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు వెలువడతాయి.


**జార్ఖండ్‌లో టఫ్ ఫైట్**

జార్ఖండ్‌లో అధికార జేఎంఎం-కాంగ్రెస్ కూటమికి, బీజేపీ సారథ్యంలోని విపక్ష ఎన్డీఏ కూటమికి మధ్య హోరాహోరీ సాగిందని ఎగ్జిట్ పోల్స్ తేల్చాయి. అత్యధిక పోల్స్ ఎన్డీఏకే మొగ్గుతున్నట్టు పేర్కొన్నాయి. బొటాబొటి మెజారిటీతో అధికారం దక్కించుకోవచ్చని అభిప్రాయపడ్డాయి. ఈ అంచనాల నేపథ్యంలో అక్కడ చివరికి హంగ్ వచ్చినా ఆశ్చర్యం లేదని పరిశీలకులు భావిస్తున్నారు. ఒక్క యాక్సిస్ మై ఇండియా మాత్రమే జేఎంఎం కూటమి గెలుస్తుందని అంచనా వేసింది. 81 అసెంబ్లీ సీట్లకు గాను దానికి 53 సీట్లొస్తాయని, ఎన్డీఏ కూటమి 25కు పరిమితమవుతుందని పేర్కొంది. మహారాష్ట్రపై తమ అంచనాలను గురువారం ప్రకటించనున్నట్టు సంస్థ తెలిపింది.

## మా కుటుంబంలో విభేదాలున్నాయి... మీకూ కుటుంబం ఉంది కదా: జగన్

ఆడుతాడని, ఏ మోసమైనా చేస్తాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు మరో పదేళ్ల సీఎంగా ఉంటారన్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా... ఎవరు సీఎంగా ఉంటారనే విషయం వారు చేసే మంచి పనుల మీద ఆధారపడి ఉంటుందన్నారు. పనులు చేసినవారిని ప్రజలు ఆశీర్వదిస్తారని అభిప్రాయపడ్డారు.

## గుట్టలో స్వర్ణ తాపడం పనులకు శ్రీకారం



భువనగిరి అర్బన్, నవంబరు 20: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ప్రధానాలయ విమాన రాజగోపురానికి బంగారు తాపడం పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ప్రధానాలయంలో ప్రతిష్ఠామూర్తుల వద్ద బంగారు తాపడం రేకులకు ప్రధానార్చకులు నల్లందీఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. గంగాజలంతో సంప్రోక్షణ చేశారు. గతంలో ధ్వజస్తంభం, గర్భాలయ ముఖద్వారం పనులు చేపట్టిన చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్ సంస్థకే ఈ తాపడం పనులను అప్పగించారు. ఇందుకు రూ.3.90 కోట్లు దేవస్థానమే చెలిస్తోంది. గాలి గోపురం కోసం 10,500 చదరపు అడుగుల రాగి రేకులకు బంగారు తాపడం పనులు చేయాల్సి ఉంది. 2025 మార్చిలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యేలోపు బంగారు తాపడం పనులను పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు. లక్ష్మీ నరసింహస్వామి దివ్యక్షేత్రంలో బుధవారం నిత్య పూజలు వైభవంగా నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వామివారిని దర్శించుకున్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయొద్దా?



భూసేకరణ చేయలేదా? మల్లన్నసాగర్ కోసం 10 గ్రామాల ప్రజలను నిండా ముంచలేదా? ఎయిర్ పోర్టు పక్కన ఫార్మాసిటీ కోసం 14 వేల ఎకరాలు సేకరించలేదా? ఇవాళ కొడంగల్‌లో భూమి సేకరిస్తే కడుపుమంట, వివక్ష ఎందుకు? నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావించి... భూసేకరణ చేయడానికి వెళ్లిన కలెక్టర్‌పై, ఇతర అధికారులపై బీఆర్ఎస్ నేతలు దాడులు చేశారు. ఇలాంటి వారిపై కేసులు పెడితే.. ఎలా పెడతారని ప్రశ్నిస్తున్నారు ఇది సమంజసమేనా? అని రేవంత్ ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిని, అందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తే ఊచలు లెక్కించడం ఖాయమని హెచ్చరించారు.

**భూసేకరణ జరగాల్సిందే..**

పరిశ్రమలు స్థాపించాలంటే, అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందేనని, ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే భూములు కోల్పోయిన వారి బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు. భూములు కోల్పోయే వారికి భూమి రేటును మూడు రెట్లు పెంచి పరిహారంగా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని, రైజింగ్ తెలంగాణగా నిలుపుతామని ప్రకటించారు. ఈ దేశానికి దశ దిశను నేర్పిన పీవీ నర్సింహారావు, చొక్కారావు, ఎంఎసఆర్‌ను అందించిన గడ్డ కరీంనగర్ అని రేవంత్ కొడియాడారు. పెప్పర్ స్ప్రేలకు భయపడకుండా తెలంగాణ నాడు ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ ఈ ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వకారణమన్నారు. పొన్నంను ఎంపీని చేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చారన్నారు. కానీ, బండి సంజయ్‌ను రెండుసార్లు గెలిపిస్తే ఆయన చేసిందేమి లేదని, మంత్రి మాత్రం అయ్యారని విమర్శించారు. ఈ ప్రాంతం నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లేవారి కోసం గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేశామని, ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఇస్తున్నామని తెలిపారు.

**కాళ్లలో కట్టెలు పెడుతున్నారు**

తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేసీఆర్ చేయలేని పనులన్నింటినీ చేస్తున్నామని రేవంత్ చెప్పారు. కేసీఆర్ ఫామ్‌హౌసలో పడుకుంటే.. కొడుకు, అల్లుడు తమ కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని మండిపడ్డారు. 25 రోజుల్లో 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ఇందుకు ఒక పెద్దమనిషిగా తమను అభినందించాల్సింది పోయి.. చిల్లర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఈ పదేళ్లలో నువ్వేమి చేశావో ఒక రోజంతా చర్చ చేద్దాం.. లెక్కలేందో తేలుద్దాం.. అసెంబ్లీకి రా సామీ. నువ్వు దిగిపో.. దిగిపో అని నీ కొడుకు, అల్లుడు అంటున్నారు. మీ నొప్పికి స్థానిక సంస్థల ఎన్నికల్లో మందు పెట్టేందుకు మావాళ్లు సిద్ధంగా ఉన్నారు" అని రేవంత్ అన్నారు. తాము వచ్చాక 50 వేల ఉద్యోగాలు కల్పించామని, వాళ్లందరినీఎల్‌బీ స్టేడియంకు పిలిపిస్తానని, వచ్చి లెక్కపెట్టుకోవాలని కేసీఆర్‌కు సవాల్ చేశారు. ఒక్క తల తగ్గినా తాను క్షమాపణ చెబుతానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఒక్క చుక్క నీళ్లు రాకున్నా.. రైతులు ఈ సీజన్‌లో 66 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసి 1.53 కోట్ల టన్నుల దిగుబడులు సాధించారని తెలిపారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.1.83 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని, కానీ.. ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

**ఫామ్‌హౌసల కోసమే రిజర్వాయర్లు..**


రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లను వాళ్ల ఫామ్ హౌస్‌ల కోసమే నిర్మించారని రేవంత్ ఆరోపించారు. ప్రాజెక్టుల కోసం సేకరించిన భూమిని బదలాయించుకుని హరీశ్‌రావు రంగనాయక సాగర్‌లో ఫామ్‌హౌస్ నిర్మించారని తెలిపారు. "హరీశ్‌రావ్.. ఏం చింతచేయకు.. నీ లెక్క కూడా తీస్తా. కేటీఆర్.. నువ్వు ఎక్కడ తిరిగినా, కుట్రలు చేసినందుకు ఊచలు లెక్క పెడతావు గుర్తుంచుకో" అని రేవంత్ హెచ్చరించారు. కొండపోచమ్మసాగర్ నుంచి కేసీఆర్ తన ఫామ్‌హౌసకు నేరుగా కాలువ నిర్మించుకుని వందల ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. దీనిపై నిజనిర్ధారణ కమిటీ వేసుకుని కొండపోచమ్మ వద్దకు రావాలని సవాల్ చేశారు. కేటీఆర్‌ను మునిసిపల్ శాఖ మంత్రిని చేస్తే జీవో 111 ఉండగా జన్వాడలో ఫామ్ నిర్మించారని, ఆయన బావమరిది మరొకటి నిర్మించుకున్నారని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గం 75 ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని, తొండలు గుడ్లు పెట్టని వెయ్యి, 1200 ఎకరాల భూమిని సేకరించి పారిశ్రామిక వాడ పెట్టి పరిశ్రమలు పెట్టి అక్కడి పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని తాను భావించానని అన్నారు. వంద మంది రౌడీ మూకలకు డబ్బులిచ్చి కలెక్టర్‌ను, ఆర్డీవోను, అధికారులను ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపడానికి ప్రయత్నిస్తే కేసులు ఎందుకు పెడతారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు.

# 'పటేల్‌గూడ' భూములను సర్వే చేయండి

### ప్రభుత్వానివో, ప్రైవేటువో తేల్చండి

### సంగారెడ్డి జిల్లా సర్వే అధికారులకు హైకోర్టు ఆదేశం

### హైడ్రా కూల్చివేతల కేసులో స్టేటస్ కో విధించిన కోర్టు



హైదరాబాద్, నవంబరు 20 : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలోని సర్వే నంబరు 6, 12లో ఉన్న భూములను సర్వే చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఆ సర్వే నంబర్లలోని భూములు ప్రైవేటువా, ప్రభుత్వానివా అన్నది గుర్తించాలని జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. పటేల్‌గూడ సర్వే నంబరు 6లో ఉన్నవి ప్రైవేటు భూములని.. రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా ప్లాట్లు కొనుక్కొని, అన్ని అనుమతులతో ఇళ్లు కట్టుకుంటే హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేశారని పేర్కొంటూ హైకోర్టులో 22పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ న్యాయవాదులు వాదిస్తూ.. ఆ భూములు సర్వే నంబరు 6లో లేవని, 12లో ఉన్న ప్రభుత్వ భూములని చెప్పారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సర్వే నంబరు 6, 12 భూములను సర్వే చేయాలని అధికారులను ఆదేశించింది. ఆ భూములు సర్వే నంబరు 6లో ఉన్నట్లు తేలితే అనుమతించిన పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టుకోవడానికి అధికారులు అనుమతి ఇవ్వాలని తెలిపింది. అలాగే పిటిషనర్లు నష్టపరిహారం కోరవచ్చంది. ఒకవేళ ఆ భూములు సర్వే నంబరు 12లో ఉన్నట్లు తేలితే.. పిటిషనర్లు తమ సేల్ డీడ్‌లు సమర్పించి రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. ఈ మొత్తం ప్రక్రియ పూర్తయ్యే వరకు స్టేటస్ కో పాటించాలని తుది తీర్పు జారీ చేసింది.

# మరో పదేళ్లు చంద్రబాబే సీఎం

### ఐదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు ఏపీ ఎకానమీ

### ఆర్థిక వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసింది

### ప్రచార యావ కోసం పాస్ పుస్తకాలపైనా బొమ్మలు

### జగన్ విధ్వంస ఫలితాలు వారసత్వంగా వచ్చాయి

### రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

### చంద్రబాబు విజన్‌తో తిరిగి నమ్మకం ఏర్పడింది

### ఆయన ఆదేశాల మేరకు మేం పనిచేస్తాం

### అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

### కూటమి ప్రభుత్వం 150 రోజుల పాలనపై చర్చ



అమరావతి, నవంబరు 20 : మరో పదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబే ఉంటారని, రాబోయే ఐదేళ్లలో ఏపీ ఎకానమీ 1 ట్రిలియన్ డాలర్ల(రూ.8.43 లక్షల కోట్లు)కు చేరుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల తాను మహారాష్ట్రకు వెళ్లినప్పుడు ఆ రాష్ట్రం ఈ మైలురాయి చేరుతుందని చెప్పానని, అయితే, విధ్వంసానికి గురైన ఏపీలో అది సాధ్యంకాదేమోనని అనుకున్నానని చెప్పారు. కానీ.. సీఎం చంద్రబాబు విజన్, ఆయన పాలనానుభవం చూశాక ఐదేళ్లలో 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందన్న నమ్మకం ఏర్పడిందన్నారు. 150 రోజుల పాలనపై బుధవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. "గంజాయి రవాణా, ఇసుక దోపిడీ, పంచాయతీల నిర్వీర్యం, దేవుడి విగ్రహాల కూల్చివేతలు లాంటివి మాత్రమే గత ప్రభుత్వం నుంచి కూటమి ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చాయి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసింది. దేశంలో తెలుగువారు ముందుండడానికి కారణమైన చంద్రబాబు లాంటి వ్యక్తిని కూడా ఇబ్బంది పెట్టారు. సొంత ప్రచారానికి భూముల పాస్‌పుస్తకాలను కూడా వదలకుండా మాజీ సీఎం బొమ్మలు వేసుకున్నారు. కానీ, అందుకు విరుద్ధంగా నేను డాక్టర్ 'యల్లాప్రగడ సుబ్బారావు' పేరును ప్రస్తావించగానే సీఎం చంద్రబాబు ఓ కాలేజీకి ఆయన పేరు పెట్టారు. డొక్కా సీతమ్మ పేరును ప్రస్తావించగానే.. చిన్నారుల మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టారు. పథకాలకు స్వాతంత్ర సమరయోధులు, త్యాగాలు చేసినవారి పేర్లు పెట్టాలి. కానీ, గత ప్రభుత్వంలో జగన్ ప్రచార యావతో తన పేర్లు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు బలిదానం చేసిన రోజును రాష్ట్ర ఉత్సవంగా జరుపుకోబోతున్నాం. కన్యకాపరమేశ్వరి బలిదానం చేసిన రోజును కూడా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

**కూటమి వచ్చాకే సకాలంలో జీతాలు**

గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎప్పుడూ 1న జీతాలు రాలేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక సకాలంలో జీతాలు అందుతున్నాయని చెప్పారు. 13,326 గ్రామ పంచాయతీలకు పల్లె పండగ కింద రూ.4500 కోట్లు విడుదల చేశామన్నారు. 'జల్‌జీవన్ మిషన్'లో ఏపీని నంబర్‌వన్ చేస్తామని సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షోభాలు, విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఉండాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలని పవన్ సూచించారు. విజయవాడ వరదల సమయంలో బురదలో దిగి పనిచేశారని గుర్తు చేశారు. "కావాలంటే చంద్రబాబు కమాండ్ సెంటర్‌లో కూర్చుని పనులు చేయించవచ్చు. కానీ, ఆయనే స్వయంగా వెళ్లి వరదలో పర్యటించి బాధితులకు ఉపశమనం కల్పించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు ఏకంగా ముగ్గురు ఐపీఎసలను సస్పెండ్ చేసిన ఘనత బాబుకే దక్కుతుంది. సోషల్ మీడియాలో మహిళలను నోటికొచ్చినట్లు మాట్లాడే సంస్కృతి ఏర్పడింది. సీఎంను సోషల్ మీడియాలో తిట్టినట్లుగానే గ్రామాల్లో మహిళలను బూతులు తిడుతున్నారు. అలాంటి వారిపై సీఎం, హోంమంత్రి ఉక్కుపాదం మోపారు" అని పవన్ అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా తాము పనిచేస్తామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలంటే మరో దశాబ్దం పాటు చంద్రబాబే సీఎంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.


**నాకంటే పవనే గట్టిగా ఉన్నారు: చంద్రబాబు**

ఉపముఖ్యమంత్రి స్పందనకు సీఎం చంద్రబాబు ప్రతిస్పందిస్తూ.. "సోషల్ మీడియా, గంజాయి అంశాల్లో నా కంటే పవన్ కల్యాణే గట్టిగా ఉన్నారు. నేరాల విషయంలో రాజీలేదు. సోషల్ మీడియా పేరుతో మహిళల్ని కించపరిస్తే వారికి అదే చివరి రోజు. ప్రతిరోజూ సోషల్ మీడియాలో మాపై ఎలాంటి కామెంట్లు పెట్టారోనని చూసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం. రౌడీలను రాష్ట్రంలో లేకుండా చేస్తాం. బ్లేడ్ బ్యాచ్ జాగ్రత్తగా ఉండాలి. ఎమ్మెల్యేలు ఎవరూ శాంతిభద్రతలను చేతిలోకి తీసుకోవద్దు. అది ప్రభుత్వ బాధ్యత" అని అన్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి డెడ్లీ కాంబినేషన్ అని, రాష్ట్రాన్ని నంబర్ వన్ చేస్తుందన్నారు.

# వృత్తి కులాలలో సగర కులాన్ని చేర్చకపోవడం అన్యాయం

**సమగ్ర కుల సర్వే లో సగరులను ఇతరుల జాబితాలో చేరిస్తే సహించేది లేదు**

**డెడికేటెడ్ కమిషన్ ముందు స్పష్టం చేసిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల సర్వే చేపట్టిన సందర్భంగా హైకోర్టు సూచనల మేరకు ఏర్పాటు చేసిన వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ ముందు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సగర కులానికి జరుగుతున్న అన్యాయాలపై వివరించారు. మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్ లో బీసీ సంఘాలు కుల సంఘాలతో డెడికేటెడ్ కమిషన్ సమావేశమై సలహాలు సూచనలు స్వీకరించింది. కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కమిషన్ కార్యదర్శి సైదులు ఇతర బీసీ వెల్ఫేర్ అధికారులతో జరిగిన చర్చల సందర్భంగా సగర కులానికి జరుగుతున్న నష్టం పై స్పష్టంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు వివరించారు. అనాదిగా సగర కులాన్ని ఆర్థికంగా రాజకీయంగా వెనుకకు నెట్టివేయబడుతూ ప్రభుత్వాల విధానాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వంలో పని చేస్తున్న అధికారులు సైతం పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని కమిషన్ ముందు వివరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే ఫార్మేట్ లో వృత్తి కులాలలో సగర కులాన్ని చేర్చకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు స్పష్టం చేశారు. అధికారుల తప్పిదమే ఇందుకు కారణమని, సర్వేలో సగరుల సంఖ్య తక్కువ వస్తే అందుకు ప్రభుత్వంలో పని చేస్తున్న ఉన్నతాధికారులే బాధ్యత వహించాలని కమిషన్ కు తెలియజేశారు. సర్వేలో కూడా ఎన్ని మరేటర్స్ సేకరిస్తున్న సమాచారంలు సగరులను 104 సీరియల్ నెంబర్లు చేర్చకుండా ఇతరుల దాంట్లో చేరుస్తున్నట్లు తమకు సమాచారం ఉందని ఆరోపించారు. సగరులను ఇతరుల జాబితాలో చేరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబాటుకు లోను కావడమే కారణంతో తమను రాజకీయంగా ఆదరించే వ్యవస్థ లేకపోవడం దురదృష్టకరమని, రాజకీయ రిజర్వేషన్లలో సగరులకు ప్రత్యేక హోదా కేటాయించాలని శేఖర్ సగర డిమాండ్ చేశారు. తమ జీవనస్థితిగతులను పరిగణలోకి తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు సముచిత స్థానం దక్కేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కమిషన్ చైర్మన్ కార్యదర్శి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారపు గణేశాచారి, గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, సంచార జాతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్ పూసల, గౌడ కుల సంఘం నాయకులు అయిలి వెంకన్న గౌడ్, విజయ్ కుమార్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ నాయి తదితరులు ఉన్నారు.

# రబీ సీజన్ గాను ఎరువులు సిద్ధంగా ఉన్నాయి



మిర్యాలగూడ నవంబర్ 20:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లాలో రబీ సీజన్ కు గాను అన్ని రకాల ఎరువులు సుమారు 57,000 మెట్రిక్ టన్నుల వరకు నిల్వ ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి. శ్రవణ్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక రైతు వేదికలో విలేఖరులతో మాట్లాడుతూ యూరియా 27,700 మెట్రిక్ టన్నులు, పొటాష్ 23,000 టన్నులు, కంప్లెక్స్ ఎరువులు 14,000 టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 14,000 టన్నులు మొత్తం 57,000 టన్నులు నిల్వ ఉన్నాయని తెలిపారు. రబీ సీజన్లో సుమారు 5.4లక్షల ఎకరాల్లో సాగుకు అవకాశముందని ఆయన తెలిపారు. సాగు విస్తీర్ణం పెరిగితే అందుకు తగ్గట్టు ఎరువుల కోసం రిక్విజిషన్ పెడతామని ఆయన తెలిపారు. గత ఖరీఫ్ లో 5.2లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని సుమారు 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానుందని ఆయన తెలిపారు. ఇంకా 40 వరికోతలు పూర్తి కావాల్సి ఉందని ఆయన అన్నారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు సుమారు 7.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని ఆయన అన్నారు. నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో. వరి సాగు ముందు చేయడం ముందుగా అమ్మకానికి వచ్చిందన్నారు. రైతులు నానో యూరియాను వాడాలని సలహా ఇచ్చారు. వరి కొయ్య కాలు కాల్చడం వల్ల వాయువు కాలుష్యం పెరుగుతుందని, భూసారం తగ్గి పోతుందని ఆయన తెలిపారు. కాల్చితే డిల్లీ పరిస్థితి జిల్లాలో ఏర్పడుతుందని ఆయన అన్నారు. కల్తీ ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు అమ్మిన ఎడుగురిపై పిడి యాక్టు కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఆయన తెలిపారు. అడవిదేవులపల్లి సంఘటన అనంతరం జాగ్రత్తలు చేపట్టామని ఆయన తెలిపారు. అంతకు ముందు ఎరువుల డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీ ధరలకు ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు విక్రయించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యమైన ఎరువులను విక్రయించాలని కోరారు. ధరల పట్టిక ప్రతి దుకాణంలో పెట్టాలని కోరారు. సమావేశంలో ఎడిఎ బి. దేవ్ సింగ్, మండల వ్యవసాయ డి.సైదానాయక, గుర్రం సరిత, ఋష్యేంద్రమని, శివకుమార్, ఉషారాణిలు పాల్గొన్నారు.

# సంచలనాల కోసం కాకుండా, ప్రజా ప్రయోజనాలకు దోహదపడే కథనాలతో మీడియా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని.

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**

**మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 20సంచలనాల కోసం కాకుండా, ప్రజా ప్రయోజనాలకు దోహదపడే కథనాలతో మీడియా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణం వలిగొండ రోడ్డులోని ఎస్ ఎం రెడ్డి గార్డెన్ లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరు రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన చౌటుప్పల్ మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని పూలమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ ప్రజల పక్షపాతిగా వ్యవహరిస్తూ, మీడియా స్వేచ్ఛగా తన బాధ్యతల్ని నిర్వర్తించేందుకే ఫోర్త్ ఎస్టేట్ గా పిలువ బడుతోందని ఆయన స్పష్టం చేశారు. అయితే సమాజ శ్రేయస్సు కోసం గతంలో మీడియా పోషించిన పాత్రకు, ప్రస్తుతం పోషిస్తున్న పాత్రకు ఎంతో తేడా ఉందన్నారు. వ్యాపార కోణంలో మీడియాను కొనసాగిస్తే ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా సమాజానికి మేలు చేయలేరని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా పురుడు పోసుకోవడం శుభ పరిణామమే అయినప్పటికీ, ఆ స్వేచ్ఛను వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం సహించరానిదన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీ తన వంతు కృషి చేస్తుందన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఆరోగ్య పథకం, ఇంటి స్థలాలు, ఇండ్లు అందించే దిశలో కృషి చేస్తున్నట్లు శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె విరాహత్ అలీ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో, నేడు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల గొంతుకగా పనిచేస్తున్న ఏకైక సంఘం తమదేనన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంలో యాభై యేండ్ల నుండి క్రియాశీలక పాత్ర పోషిస్తూ, జాతీయ స్థాయిలో జర్నలిస్టుల గొంతుకగా నిలిచిన శ్రీనివాస్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ గా కొనసాగడం మీడియా రంగానికి శు భపరిణామమని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం తమ సంఘం కృషి చేస్తున్నట్లు విరాహత్ స్పష్టం చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు చౌటుప్పల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పాత్రికేయులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎలిమినేటి ఇంద్రారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు మల్లేశం, జర్నలిస్టుల ఆరోగ్య కమిటీ సభ్యులు జహంగీర్, జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు రాంరెడ్డి, సీనియర్ రిపోర్టర్లు సుర్కంటి మహేందర్ రెడ్డి, పందుల నరసింహ, చిదుగుల్ల జంగయ్య గౌడ్, దొడ్డి రాములు, ఉబ్బు లింగస్వామి, దోనూరు జగన్ రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, బొమ్మ మల్లేష్, ఊదరి శ్యామ్ సుందర్, కొత్తోజు కుమారస్వామి, బుల్లోజు సందీప్, బొడిగె ప్రభాకర్, బోదుల నరేష్, సురివి కిరణ్, లింగా నాయక్, ఎండి రఫీ, చిలివేరు సంజీవ, ఆరుట్ల లింగస్వామి,కలకొండ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సంబంధాలు బలహీన పడుతున్న దశలో రిటైర్డ్ ఉద్యోగులు ఇటువంటి ఆశ్రమాన్ని నిర్వహించడం చాలా శుభపరిణామం

**తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 20చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరులో శ్రీ సాయి వృద్ధఆశ్రమం వారి సహకారంతో వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అశోక్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని భవనాన్ని, గోషాలను సందర్శించి ఆశ్రమంలో ఉన్న వసతులను పరిశీలించి ఆశ్రమానికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఇలాంటి ఆశ్రమం నడుపుతున్నందుకు సాయి యాదాద్రి సేవా సంస్థ డి అశోక్, వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సంబంధాలు బలహీన పడుతున్న దశలో రిటైర్డ్ ఉద్యోగులు ఇటువంటి ఆశ్రమాన్ని నిర్వహించడం చాలా శుభపరిణామాలని కొనియాడారు. ఇంతటి చక్కటి ప్రశాంత వాతావరణంలో వారికి సేవలు అందిస్తున్న సాయి యాదాద్రి వృద్ధాశ్రమంకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో ఉమ్మడి కుటుంబాల ద్వారా మానవ సంబంధాలు ఉంటాయని తెలిపారు.డబ్బులు ఉన్నప్పటికీ వాటిని ఎలా ఖర్చు చేయాలో కొందరు, మరికొందరు వాటిని ఏ విధంగా సేవ రూపంలో వినియోగించాలని ఇంకొందరు ఉంటుంటారని తెలిపారు. మానవసేవే మాధవ సేవ అనే దృక్పథంతో ప్రతి ఒక్కరు ఉండాలని కోరారు.అనంతరం సాయి సాయి యాదాద్రి సేవాశ్రమ సభ్యులచే చౌటుప్పల్ మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు జీవిత బీమా బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు దెబ్బటి అశోక్, జె వై శెట్టి,కోశాధికారి విద్యాసాగర్ రెడ్డి, సభ్యులు నారాయణ, అప్పారావు, రాజశేఖర్ విలేకరులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పిల్లల దినోత్సవం సందర్భంగా ప్రగతి విద్యార్థులకు ప్రత్యేక పిక్నిక్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20 ప్రపంచ పిల్లల దినోత్సవం (నవంబర్ 20) సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రగతి విద్యాసంస్థ విద్యార్థులకు పర్యావరణం మధ్య అనుభూతిని అందించేలా ప్రత్యేక పిక్నిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పిక్నిక్లో విద్యార్థులు ఆహ్లాదకరమైన ఆటలతో పాటు ప్రకృతితో మమేకమయ్యే అవకాశాన్ని పొందారు. పాఠశాల టీచర్లు, సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ దేవాలయాలతో పాటు, గ్రీనరీలతో నిండి ఉన్న పార్క్లోకి తీసుకెళ్లబడ్డారు. అక్కడ పిల్లలు పలు ఆటలు ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. పిల్లలకు బోధనతో పాటు వినోదం, విశ్రాంతి కూడా ముఖ్యమని గుర్తుచేసేలా ఈ పిక్నిక్ ఏర్పాటు చేశారు.అంతేకాకుండా, పిల్లల శక్తి, సంతోషం అనేవి ప్రపంచానికి శాంతి, అభివృద్ధికి బలంగా నిలుస్తాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ పిక్నిక్ పిల్లలందరికీ ఒక చిరస్మరణీయ అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలె శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నీరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

**బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి.**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్)యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన పాలకుర్ల జంగయ్య, జంగమ్మ దంపతుల కుమార్తె పాలకుర్ల దివ్య వివాహానికి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి గారు 100 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు నా వంతుగా సహాయ సహకారాలు చేయడానికి నేను ముందుంటానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సదర్ పల్లి వెంకటేష్,మారసాని సాయి,బొంగు మధు,పాలకుర్ల లింగస్వామి, సోమనబోయిన మహేష్,పాలకుర్ల సాయి నీళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్ అవసరాల దృష్ట్యా 300 ఫీట్ల రోడ్

**ఫోర్త్ సిటీ.. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల అదృష్టంలి**

**-రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం:. కె ఎల్ ఆర్**



వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 20 =విపక్షాలు అనవసరంగా రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం, ప్రకటనలు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో హైదరాబాద్ లో చిన్న రోడ్డు ఉన్నా సరిపోయేది.. ప్రస్తుతం మహానగరంగా మారటంతో రోడ్లు, డ్రైయినేజీ, ట్రాఫిక్ సమస్య పెరిగి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఓ ఆర్ ఆర్ వేసేటప్పుడు ఇదే విపక్షాల విమర్శలు... అంతా పెద్ద రోడ్డు ఎందుకని. కానీ నేడు ఓఆర్ఆర్ మీద వెళ్తున్న వెహికిల్స్ కు ఆ రింగ్ రోడ్డు కూడా సరిపోయే పరిస్థితి లేదని కిచ్చెన్నగారు చెప్పారు.అందుకే ఫోర్త్ సిటీకి భవిష్యత్ అవసరాల దృష్ట్యా 300 ఫీట్ల రోడ్డు వేసి దానిలోని మెట్రో రైలు మార్గం కూడా వేస్తామని కె ఎల్ ఆర్ వివరించారు.ఈ బృహత్ ప్రణాళిక వల్ల రైతులకు, ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో మేలు, లాభం చేకూరుతుందని చెప్పారు.కావున ఓఆర్ ఆర్ కు ఆర్ ఆర్ ఆర్ మధ్య ఫోర్త్ సిటీ మరో మహానగరం కానుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.రైతన్నలు అధైర్యపడొద్దని.. సీఎం రేవంత్ రెడ్డి కర్షక ప్రభుత్వంలో ఎలాంటి నష్టం, ఇబ్బందులు ఉండవని కె ఎల్ ఆర్ భరోసా ఇచ్చారు.



# బృందావన్ కాలని సమస్యలను పరిష్కరిచేదుకు కృషి చేస్తా..బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 20 ==

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ లోని బృందావన్ కాలనీలో మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పర్యటించి కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్యలు మరియు పలు సమస్యలను తక్షణమే మేయర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్,కాలనీ ప్రెసిడెంట్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



కల్వకుర్తి.వెల్దండ నవంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- వెల్దండ మండలానికి చెందిన రేడియో మెకానిక్ లక్ష్మయ్య తండ్రి రామచంద్రయ్య ఆకస్మితంగా మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ జాతీయ బీసి కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి రామచంద్రయ్యభౌతిక దేహాన్నికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. భవిష్యత్తులో మృతుడి కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసానిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అల్లీపూర్ పాఠశాల 300 విద్యార్థులకు టీషర్ట్ ల ప్రధానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి పొలస శ్రీధర్ ఆల్లిపూర్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న 300 మంది విద్యార్థులకు ఉచితంగా 60,000 ల రూపాయల విలువ గల టీ షర్ట్ లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపాధ్యాయులు పొలాస శ్రీధర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఎపీసీ చైర్మన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 20:-( వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ స్వాముల కోసం ఆలయ కమిటీ సభ్యులు గుడిపాటి నవీన్ బ్రదర్స్, బండారు కుశలయ్యల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మొదటి రోజు బుధవారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కార్యక్రమ నిర్వాహకులతో కలసి స్వాములకు అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ స్వాములు అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమానికి సహకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గుడిపాటి నవీన్ బ్రదర్స్, బండారు కుశలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయిక్, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ఉబ్బపల్లి కాశయ్య,అమృతరెడ్డి, చల్ల వెంకన్న, బూడి సైదులు, షాగం జలంధర్ రెడ్డి, బాసానీ గిరి, వెంకట్రామిరెడ్డి, బల్గు శ్రీనివాస్, కౌన్సిలర్లు దేశిది శేఖర్ రెడ్డి, రవినాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షుడిగా కత్తుల పరమేష్ నియామకం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 20

మునుగోడు నియోజకవర్గ సమీక్ష సమావేశం చౌటుప్పల్ లో నిర్వహించగా, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భువనగిరి కంటెస్టెడ్ ఎంపీ అయితరాజు ఆభయేందర్ ముఖ్య అతిథి గా హాజరై బీఎస్పీ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడిగా కత్తుల పరమేశ్, మున్సిపల్ కార్యదర్శి వీరమల్ల లింగుస్వామి కి నియామక పత్రం అందజేయడం జరిగింది. పులే అంబేద్కర్ కాన్సిరాం మహనీయుల ఆలోచన విధానంతో బహుజన రాజ్య స్థాపనకొరకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని కత్తుల పరమేశ్ అన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా అసెంబ్లీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోర్డు కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్ ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు మాధ రమేష్, గడ్డమీది బాబు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశం మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాయికల్ మండల%శీ% వీరాపూర్ గ్రామానికి చెందిన కనికరపు జలజ కు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 26 వేల రూపాయల విలువగల చెక్కును అందజేసిన రాయికల్ మండల నాయకులు జాన గోపి, ప్రవీణ్.



## కీ:శే: పులి శేషయ్య స్మారక రంగస్థల పురస్కార నాటకోత్సవాలు

మిర్యాలగూడ, నవంబర్ 20 :- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో హౌజింగ్ బోర్డ్ శ్రీవేంకటేశ్వర దేవాలయంలో మంగళవారం రాత్రి కీ:శేబీ పులి శేషయ్య స్మారక రంగస్థల పురస్కార నాటకోత్సవం, కీ:శే: ధరావత్ శివరాంనాయక్ సంతాప సభ జరిగాయి. ఈ కార్యక్రమానికి బోయన పల్లి భుజంగరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరైనారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తడకమళ్ళ రాంచందర్ రావు, కార్యదర్శి పులి కృష్ణమూర్తి, జిల్లా నాటకసమాజాల సమాఖ్య అధ్యక్షుడు రామావతారం, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జి.పుల్లయ్య, శ్రీవేంకటేశ్వర దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ సూదిని వెంకటరెడ్డి,శ్రీ కన్నెగుండ్ల రంగయ్య ,జి.సాయిలు, పులిశేషయ్య కుమారుడు డా: పులి శ్రీనివాస్ శర్మ, ఖమ్మం రంగాచారి గారలు హాజరై శేషయ్య, శివరాం నాయక్ లకు నివాళులర్పించారు. మిర్యాలగూడ లో నిర్మించిన కళాభారతి ఆడిటోరియం వెంటనే కళాకారులకు, సాంస్కృతిక కార్యక్రమాల కు అందుబాటులోకి తేవాలని ముఖ్య అతిథి,వక్తలు కోరారు . ఈ కార్యక్రమంలో తడకమళ్ళ రాంచందర్ రావు, శివసుబ్రహ్మణ్యం, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ ,యస్.కె.ముస్తఫా, డి.వెంకటేశ్వర్లు గారలను వారి కళా సేవకై కీ:శే: పులి శేషయ్య స్మారక పురస్కారాలతో సన్మానించారు.తర్వాత మిర్యాల గూడ సాంస్కృతిక కళా కేంద్రం వారు "బ్రహ్మరథం" పద్య నాటకం భారీసెట్టింగులతో ప్రదర్శించారు. ప్రేక్షకుల హర్షద్వానాలతో నాటకం ఆద్యంతం రక్తి కట్టింది. నాటకాన్ని ప్రశంసించారు.

# పేదలకు అండగా ఐక్యత ఫౌండేషన్

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్.. సుంకిరెడ్డి

కల్వకుర్తి నవంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఉచిత కంటి వైద్య శిబిరం రెండవ రోజు నిర్విరామంగా కొనసాగుతుంది.ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఆమనగల్ ప్రభుత్వ దవాఖానా సూపరింటెంట్ తిరుపతి రెడ్డి మరియు కంటి వైద్య నిపుణులు డా.చంద్రశేఖర్ మాట్లాడుతూనిస్వార్థ సేవ చేస్తూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయం కొనియాడారు.వీరితో పాటు శిబిరాన్ని సందర్శించిన ఫౌండేషన్ ఎగిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిభిరం ఈ నెల నవంబర్ 27 వ తేది వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు కొనసాగుతుందని రెండవ రోజు విజయవంతంగా కొనసాగిన ఉచిత కంటి శిబిరంలోరెండవ రోజు సాయంత్రానికి 360 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా...దాదాపు 250 మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని,30 మంది పేషంట్లు రెండవ రోజు కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు.ఇంకా ఏడురోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్నినియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని



కోరారు.ఈ కార్యక్రమంలోఆమనగల్ ప్రభుత్వ దవాఖానా సూపరిండెంట్ ట్ తిరుపతి రెడ్డి,డా.చంద్ర శేఖర్ తో పాటు ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ ప్రసాద్ రెడ్డి మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్, మల్లయ్య,మల్లేష్ నాయక్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్,కొండల్ రెడ్డి,రఘు, యాదయ్య,శేఖర్,శ్రీపతి, రవి యాదవ్,అభినవ్ రెడ్డి,శ్రీను, మహేష్,మల్లేష్ నాయక్,కళ్యాణ్, భాస్కర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడలి జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20

బుధవారం రోజున జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనికి చేసి ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడలని అధికారులను ఆదేశించినారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వెంటనే తూకం వేయాలని అధికారులకు సూచించారు. మరియు తప్ప తాలు లేకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాటి పత్తర్లు, మంచినీరు అందుబాటులో ఉండేలా చూడలని ఆదేశాలు జారి చేసినారు. రాయికల్ మండలంలోని కిష్టంపేట్, అయోధ్య, భూపతిపూర్, బోర్నపల్లీ, ఒడ్డె లింగాపూర్, చింతలూర్ పాక్స్ లు మరియు రాయికల్ ఎఎంసీ ను సందర్శించినారు.



## శ్రీ ఈదమ్మ మాత తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నాగోల్ లోని ఈదమ్మ మాత తృతీయ వార్షికోత్సవంలో దేవాలయం నిర్వాహకులు బొడ్డుపల్లి కృష్ణ ఆహ్వానం మేరకు పాల్గొని ఈదమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు, శ్రీ ఈదమ్మ మాత ఆలయ కమిటీ సభ్యులు బద్దం ధనుంజయ్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాగోల్ మాజీ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, శ్రీ ఈదమ్మ మాత ఆలయ కమిటీ సభ్యులు, చుక్కయ్య, శంకర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మధు, కార్తీక్, విజయ్, సంజీవ్, విగ్నేష్, చైతన్య నాగోల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## జాం అయిన మురుగు కాల్వలను శుభ్రం చేయించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ నవంబర్ 20:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ రౌండ్ వద్ద మురుగు కాల్వ జాం కావడంతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బుధవారం నిలబడి శుభ్రం చేయించారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షం పడినప్పుడు డ్రైనేజ్ నిండిపోయి రోడ్డుపై నీరు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో బిఎల్ఆర్ మున్సిపల్ కార్మికులతో పూర్తిగా శుభ్రం చేయించారు. ఈ సమస్య మళ్లీ రాకుండా శాశ్వత పరిష్కారం జరగాలని ఆయన అన్నారు.



## రావుల ముత్యాలమ్మ మృతదేహానికి నివాళులర్పించిన పిసిసి సభ్యులు వేణుధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి నవంబర్ 20 వార్త మిర్రర్

చింతకుంట్లా గ్రామానికి చెందిన రావుల ముత్యాలు గారి మాతృమూర్తి లక్షమమ్మ అనారోగ్యంతో మరణించారు అనే వార్త విని వారి స్వగృహంనికి చేరుకొని మృతదేహానికి పూలమల వేసి ప్రఘుడ సానుభూతి తెలిపిన పిసిసి సభ్యులు పీ ఏ సీ ఎస్ ఛైర్మెన్ డా" దూదిపాల వేణుధర్ రెడ్డి వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. వారితో పాటు మాజీ సర్పంచ్ పంది రుద్రమశ్రీను, ఎల్లయ్య, వినోద్, మధర్ ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



## రావుల ఎల్లయ్య మృతి బాధాకరం మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్

కొండ మల్లేపల్లి నవంబర్ 20 వార్త మిర్రర్ :

కొండమల్లెపల్లి మండలం వర్ధమనిగూడెం గ్రామానికి చెందిన రావుల ఎల్లయ్య మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం వర్ధమనిగూడెం గ్రామంలో రావుల ఎల్లయ్య మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్లయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట రమావత్ తులిసిరమ్,పిల్లి పరమేష్, నేనావత్ శంకర్ నాయక్, ఎటెల్లి రాంబాబు,వెంకన్న,అమర్ సింగ్,తదితరులు ఉన్నారు



## సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞాపికను అందజేసిన మాజీ ఎంపిటిసి గౌతమి

దేవరకొండ నవంబర్ 20 వార్త మిర్రర్ ::హైదరాబాదులో భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం నాడు తెలంగాణ రాష్ట్రంలో పనిచే స్తున్న ఇందిరా ఫెలో సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సూచన మేరకు మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షత్రియ కార్యక్రమం గురించి మైనంపల్లి మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి గురించి వివరిస్తూ ముఖ్యమంత్రికి జ్ఞాపికను ఆమె అందజేశారు.



## ఓయూ లైబ్రరీ సైన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పొన్నాల ఫౌండేషన్ చెక్కు అందజేత

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 20....

ఉస్మానియా విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పొన్నాల పౌండేషన్ ద్వారా గోల్డ్ మెడల్ ఇచ్చేందుకు ఓయూ పూర్వ విద్యార్థి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ముందుకు వచ్చారు. ఈ మేరకు ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారంతో చర్చించి తన ఆసక్తిని ప్రతిపాదించారు. ఓయూ నిబంధనల మేరకు ఐదు లక్షల రూపాయల ఐబై వేల రూపాయల చెక్కును అందించారు. నగదు డిపాజిట్ పై వచ్చిన ఇంట్రస్ట్ తో ఏటా లైబ్రరీ సైన్స్ విద్యార్థికి బంగారు పతకాన్ని అందిస్తారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్.... పొన్నాల లక్ష్మయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థిగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది స్నాతకోత్సవం నుంచి పొన్నాల పౌండేషన్ తరఫున లైబ్రరీ సైన్స్ లో గోల్డ్ మెడల్ ఇవ్వనున్నట్లు ప్రొఫెసర్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓయూలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు చర్చకు వచ్చాయి. ఇందుకు లైబ్రరీ ఆధునికీకరణపై పొన్నాల ఫౌండేషన్ ద్వారా తగిన సహకారం అందిస్తామని పొన్నాల లక్ష్మయ్య హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లైబ్రరీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. తాను ఐదవ తరగతి చదువుకునే రోజుల్లో స్వగ్రామం ఖిలాషాపూర్ లో నెలకు ఒక రూపాయి జీతానికి గ్రంథపాలకుడిగా పనిచేసే వాడినని అప్పుడు తనకు పుస్తకపఠనంపై ఆసక్తి ఏర్పడిందని తన చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. తాను చదువుకున్న విశ్వవిద్యాలయానికి తిరిగి ఏదైనా చేయాలన్న తన ఆలోచనలను పంచుకున్నారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన నేషనల్ లైబ్రరీ వీక్ ముగింపు సందర్భంగా... పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఓయూ మెయిన్ లైబ్రరీ ఇంఛార్జ్ లైబ్రేరియన్ డాక్టర్ అచలా మునిగల్ పాల్గొన్నారు.



## గిరిజనుల భూముల జోలికి వస్తే ఖబర్దార్ రేపు జరిగే స్థానిక ఎలక్షన్ లో గిరిజన దెబ్బ రుచి చూపిస్తాం

### అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక గిరిజన భూములను లాక్కోవడం సిగ్గుచేటు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) రాష్ట్రంలో అరెస్టు చేయబడ్డ గిరిజన విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే విడుదల చేయాలి. అట్టి అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం,సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాల భూములను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వ కుట్రను తిప్పి కొడతాం,వ్యవసాయం చేసుకొని బతికే గిరిజనుల భూముల జోలికి వస్తే ఖబర్దార్ బిడ్డ రేపు జరిగే స్థానిక ఎలక్షన్లో మేమెంటో చూపిస్తాను,ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులను ముందస్తు అరెస్టులు చెయ్యడం జరిగింది బాధితులకు న్యాయం చేయకపోతే త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం అని తెలిపారు,లంబాడి హక్కుల పోరాట సమితి మరియు యాదాద్రి గిరిజన విద్యార్థి సంఘం నాయకులు



## ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్ చేస్తున్న లయన్స్ క్లబ్ కు అభినందనలు

మిర్యాలగూడ, నవంబర్ 20:-( వార్త మిర్రర్)) మిర్యాలగూడ పట్టణంలోని రామ చంద్రగూడెం టీకె రంగాచార్య - రంగనాయకమ్మ స్మారక లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాధవి దంపతుల ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ పూర్తయిన వారికి కళ్ళజోడ్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కంటి పరీక్షలు, చికిత్స అందిస్తూ వారికి చూపుని అందిస్తున్న లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే వారి సేవలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో కూడా వారి సేవలను అందిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ జె.రాజు, డైమండ్ శ్రీనివాస్, మాషెట్టి లింగయ్య, జొన్నలగడ్డ మల్లారెడ్డి, మొక్కపాటి వేంకటేశ్వరరావు, , నిర్వాహకులు పాల్గొన్నారు.



### యాదగిరి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న చింతల రవికుమార్ గుప్త.

రంగారెడ్డి జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....

రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంకిమల్ల యాదగిరి దశదిన కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళు లు అర్పించిన బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా. వనస్థలిపురం గణేష్ టెంపుల్ దగ్గరలో యాదగిరికి చెందిన నివాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ యాదగిరి గారు చాలా గ్రామాలలో ఉపాధ్యాయుడిగా సేవలు అందించారు అని, తాను బస్సు సౌకర్యం లేని గ్రామాలకు తాను స్వయంగా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లి విద్యా బోధన చేశారు, తాను చాలామంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దారని వారి సేవలను తన విద్యార్థులు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల రవికుమార్ గుప్త తో పాటు తన మిత్రులు లాగోని శ్రీధర్ గౌడ్, ముక్కా రమేష్, సంజయ్ కుమార్, రాజశేఖర్, పరమేష్ గౌడ్, వంశీధర్ రెడ్డి, మనోజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి అమ్మినా సేవించినా కఠిన శిక్షలు

### అమ్మాయిలను వేధించిన ఫోక్సో చట్టం క్రింద జైలు

### షి టీం ఎస్ఐ నరేష్

మిర్యాలగూడ, నవంబర్ 20:-( వార్త మిర్రర్) గంజాయి డ్రగ్స్ తదితర మాదక ద్రవ్యాలను అమ్మినా సేవించిన కఠిన శిక్షలు ఉంటాయని షీ టీం ఎస్ఐ కె.నరేష్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పర్యావరణం ప్రజారోగ్యం అనే కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు మంచి స్నేహితులతో సహవాసం చేయాలని చెడు వ్యసనాలకు అలవాటయిన వారితో సహవాసం చేస్తే జీవితం నాశనం అవుతుందన్నారు. ఒకసారి క్రైమ్ లో పేరు నమోదయితే ఉద్యోగ అవకాశాలు కూడా కోల్పోతారన్నారు. డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, అమ్మాయిలను వేధించినా, సోషల్ మీడియాలో అ సభ్యకర మెసేజ్ పంపినా పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు ఉంటాయని, గంజాయి డ్రగ్స్ కు సంబంధించి ఏమైనా సమాచారం ఇవ్వాలి అనుకుంటే 100కు కాల్ చేయాలని ఫోన్ చేసిన వారి పేరు గోప్యంగా ఉంచడం జరుగుతుందని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ షరీఫ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జె కొండల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అజయ్ కుమార్, ఆంగ్ల అధ్యాపకులు రాజరత్నం, కళ్యాణ్ మంగయ్య, శ్రవణ్ అశోక్ పాల్గొన్నారు

# పూర్తీ స్థాయిలో చెరువులకు చేరని చేప పిల్లలు

### చేపల పంపిణీలో పర్యవేక్షణ లేని సంబంధిత అధికారులు

### మత్స్యశాఖ వెళ్లి స్థాయి ఉద్యోగులతో ఇస్తారాజ్యంగా చేపల పంపిణీ

### స్పందించని జిల్లా శాఖ అధికారులు, లబోదిబో మంటున్న మత్స్యకారులు సొసైటీ సంఘాలు

దేవరకొండ నవంబర్ 20 వార్త మిర్రర్ :మత్స్యకారుల సంక్షేమానికి పాటుప డుతున్నామని పాలకులు చెబుతున్నా ఆ మేరకు ఫలితాలు కనిపించడం లేదు. జిల్లాలో చేపల పంపిణీ అంతంత మాత్రంగానే సాగుతోంది. చెరువులు నిండుకుండల్లా ఉంటున్నా దేవరకొండ నియోజక వర్గంలో మత్స్యసంపద కరువైంది. సర్కారు ఉచితంగా చేపడుతున్న చేపల పంపిణీ కుంటుపడుతోంది. లక్ష్యంలో సగం మాత్రమే నెరవేరిందని తెలుస్తోంది.అధికారుల అలసత్వం చేపల పంపిణీలో పర్యవేక్షణ అవగాహన లేని కింది స్థాయి ఉద్యోగులతో గ్రామాలలోని సొసైటీలకు చేపల పంపిణీ చేయడం హాస్యాస్పదం. దేవరకొండ పట్టణంలో బుధవారం నాడు స్థానిక వ్యవసాయం మార్కెట్ యార్డ్ లో డిండి పరిధిలోని దేవరకొండ, చందంపేట నేరేడు గోమ్ము డిండి మండలాలలో ఆయా గ్రామాల చెరువులకు పంపిణీ చేయాల్సిన చేప పిల్లలను నిర్వాహకులు ఇష్టారాజ్యంగా పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామాలలో ఒక్కొక్క చెరువుకు సుమారు 3000 నుండి 6000 చేప పిల్లలు పంపిణీ చేయాల్సి ఉండగా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకుండా సంబంధిత కిందిస్థాయి ఉద్యోగుల పర్యవేక్షణలో చేప పిల్లల పంపిణీ పూర్తిస్థాయిలో అమలుపరచడంలో నిర్వాహకులు విధానాలను తుంగలో తొక్కిస్తున్నారు. 6000 చేప పిల్లలు పంపిణీ ఉండగా సుమారుగా 3000 నుండి 4000 చేపలను మాత్రమే చెరువుల కమిటీ సభ్యులకు పంపిణీ చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై చేప పిల్లల పంపిణీ పూర్తిస్థాయిలో చెరువులకు పంపిణీ చేయాల్సిన చేప పిల్లలను అమలు చేస్తున్నామని సంబంధిత అధికారులు వారిని మభ్యపెడుతూ మాట దాట వేస్తున్నారు. సుమారుగా బుధవారం నాడు రెండు వాహనాలలో పంపిణీ చేసిన చేప పిల్లలు నాలుగు మండలాలకు సంబంధించిన మత్స్యకారులు, చెరువుల సొసైటీ మెంబర్లు హాజరు కాకపోగా నిర్వాహకులు వారి ఇష్టానుసారంగా అంది వచ్చిన కాడికి చేప పిల్లలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో చేతివాటం బాగా ప్రదర్శిస్తున్నారు తీరుమారని అధికారుల పనితీరు::::::ఇటీవల నల్లగొండ జిల్లా లో ఒక నియోజకవర్గంలో స్వయాన ఆ నియోజకవర్గ శాసనసభ్యులు చెరువులలో పంపిణీ చేసే చేప పిల్లల అధికారులు పూర్తిస్థాయిలో చేప పిల్లలను వదలడం లేదని అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన శాసనసభ్యులు. అది మరవకమునుపే దేవరకొండ నియోజకవర్గం లోని డిండి పరిధిలోని 241 చెరువుల గాను రాష్ట్ర ప్రభుత్వం చేపల పంపిణీ 66 లక్షల 32వేల 440 చేప పిల్లలను విడుదల చేయాలని అధికారులకు





ఆదేశాలు ఇవ్వగా సంబంధిత అధికారులు చేప పిల్లలు చెరువులలో వదలడంలో కొంత జాప్యం జరిపి చెరువులలో వదలాల్సిన చేప పిల్లలను పూర్తిస్థాయిలో చెరువులలో వదలడం లేదన్న అపోహలు అనుమానాలు మత్స్యకారులలో తలెత్తుతున్నాయి. కనీసం చేప పిల్లలను సంబంధిత చెరువుల సొసైటీ వారికి పంపిణీ చేసే విధానంలో మత్స్యకార సొసైటీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల పలు అనుమానాలు కూడా కలుగుతున్నాయి. కింది స్థాయి ఉద్యోగులతో చేపల పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమో అనే సొసైటీ వారు ప్రశ్నిస్తున్నారు.అధికారుల మొండివైఖరి::::::చేపల పంపిణీ చేసే నిర్వాహకులు పాలిథిన్ కవర్లో వారికి తోచినంత చేప పిల్లలను సుమారుగా వేయడం తప్ప సరైన క్రమ పద్ధతిలో లెక్కలు లేకుండా వారి ఇష్టానుసారంగా చేప పిల్లలను పంపిణీ చేయడంలో నిర్వాహకులు చేతివాటం చూస్తున్నారన్న అనుమానాలు లేకపోలేదు. కానీ వాటిని పర్యవేక్షణ చేపట్టాల్సిన అధికారులు తూతూ మంత్రంగా కిందిస్థాయి ఉద్యోగులతో చేపల పంపిణీ నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తుంది.పూర్తిస్థాయిలో చెరువుకు చేరని చేపలు::::::అదేవిధంగా చెరువుల్లో చేపలను అధికారులు రెండు రకాలుగా వదులుతారు. నీరు నిల్వ ఉండే సామర్థ్యాన్నిబట్టి కొన్నింటిని నిర్ధారిస్తారు. పూర్తిగా నీటితో నిండి ఉన్న చెరువుల్లో 45 రోజుల వయసున్న 35-40 మిల్లీమీటర్ల చేపలు వదులుతారు. ఏడాది మొత్తం నీరు నిల్వ ఉండే చెరువులు, రిజర్వాయర్లల్లో 75 రోజుల వయసు ఉండే 90-100మిల్లీ మీటర్ల పొడవు ఉండే చేపలను వదులుతారు. పంపిణీ చేసిన చెరువులు దాదాపు కిలో సైజు పెరగడానికి ఆరు నెలల సమయం పడుతుంది. జూన్, జూలైలో రిజర్వాయర్లల్లో చేపలను వదిలితే అవి డిసెంబరు నుంచి రెండు, మూడు నెలలపాటు పట్టుకొని అమ్ముకొనే వీలు ఉంటుంది. సెప్టెంబరులో చేపలు వదిలితే అవి ఫిబ్రవరి వరకు పట్టుకొనే అవకాశం ఉంటుంది. వేసవిలో ఉష్ణోగ్రతల కారణంగా కొన్ని చేపలు చనిపోవడంతోపాటు బరువు తగ్గొచ్చు. తద్వారా ఆయా చెరువులపై ?ఆధారపడే మత్స్యకారులునష్టపోయే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అక్టోబరులో పంపిణీ చేసిన చేపల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## జీవితంలో ఈ భావన పూర్తిగా వదిలేయండి.. ఉన్నతస్థాయికి చేరే అవకాశాలు పెరుగుతాయి



తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 20ఆత్మన్యూనత జీవితానికి చాలా అడ్డంకిగా ఉంటుంది. అవకాశాలను దూరం చేస్తుంది. అందుకే ఈ భావనను త్యజించేయాలి. అందుకు ఏం చేయాలో ఇక్కడ తెలుసుకోండి.జీవితంలో ఈ భావన పూర్తిగా వదిలేయండి.. ఉన్నతస్థాయికి చేరే అవకాశాలు పెరుగుతాయిఆత్మన్యూనత భావనతో చాలా మందిలో ఆత్మవిశ్వాసాన్ని అణచివేస్తూ ఉంటుంది. ఎప్పుడూ ఇతరుల కంటే తాము తక్కువ అని భావిస్తుంటారు. దీంతో జీవితంలో వచ్చిన చాలా అవకాశాలను వాడుకోలేకపోతుంటారు. శారీరక, సామాజిక, ఆర్థిక సహా చాలా విషయాల్లో ఆత్మన్యూనత ఉంటుంది. వ్యక్తిగతంగా వేర్వేరు అంశాలపై చాలా మంది ఈ భావనతో కుంగిపోతుంటారు. దీనివల్ల చాలా నష్టాలు కలుగుతాయి. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సందేహిస్తుంటారు. అభిప్రాయాలను బయటికి చెప్పకుండా మదనపడుతుంటారు. అన్నింటికీ వెనక్కి వెళు తుంటారు. దాదాపు అందరూ ఏదో దశలో ఏదో విషయంపై దీన్ని ఎదుర్కొని అంటారు. అయితే కొందరిలో మరీ ఎక్కువగా ఉంటుంది. జీవితంలో ఆత్మన్యూనతను కచ్చితంగా అధిగమించాల్సిందే. ఎవరికి కంటే తక్కువ కాదనుకోవాలి ఎదుటి వారి కంటే తాము తక్కువ అని అనుకోవడమే ఆత్మనూన్యతకు ప్రధానంగా ఉంటుంది. ఏ విషయంలో అయినా తమను తాము అల్పులమని అనుకోవడం మానేయాలి. ఆత్మవిశ్వాసాన్ని నింపుకోవాలి. తాము అనుకుంటున్నది వాస్తవమేనా, అందుకు అర్థముందా అనేది ఆలోచించుకోవాలి. ఏ విషయంలో ఆత్మన్యూనతకు గురవుతున్నామనేది విశ్లేషించుకొని.. దాన్ని అధిగమించేలా అడుగులు వేయాలి. ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి.ఏమనుకుంటున్నారో అనే చింత వద్దు'నా గురించి ఇతరులు ఏమనుకుంటున్నారో' అని ఆలోచిస్తూ చాలా మంది ఆత్మన్యూనతకు గురవుతుంటారు. కొన్నిసార్లు అవతలి మన వాళ్లు గురించి ఆలోచించకపోయినా అలా ఊహించుకుంటూ ఉంటారు. ఇలాంటి ఆలోచనలు పూర్తిగా మానేయాలి. ఎదుటి వ్యక్తులు ఏమనుకున్నా మీ అభిప్రాయమే ముఖ్యమని అనుకోవాలి. మీ మనసులో ఉన్నది చెప్పేయాలి. చేయాలనున్నది ఆత్మవిశ్వాసంతో చేసేయాలి. ఏదైనా అవకాశం వస్తే తటపటాయించుకుండా.. ఎవరు ఏమనుకుంటారోననే సంశయం లేకుండా ముందడుగు వేసి కృషి చేయాలి.ఏ విషయమో గుర్తించాలిఅసలు మీరు ఏ విషయంలో ఎక్కువగా ఆత్మన్యూనతకు గురవుతున్నారో ఆలోచించాలి. ఏ అంశం వచ్చినప్పుడు చిన్నబుచ్చుకొని వెనక్కి వెళుతున్నారో గుర్తించాలి. అందుకు ఏ పరిస్థితులు కారణంగా ఉన్నాయో, గతంలో జరిగిన ఘటనలు ఏమైనా ప్రభావం చూపుతున్నాయా అనేది విశ్లేషించుకోవాలి. దీనిద్వారా మీ విషయంలో న్యూనత చెందకుండా ఉండేందుకు చర్యలు ప్రభావంతంగా తీసుకోవచ్చు. సమస్య నుంచి బయటపడొచ్చు.మీతో మీరు మాట్లాడుకోండి మీతో మీరు పాజిటివ్?గా మాట్లాడుకోవడం అలవాటు చేసుకోవాలి. మీ చర్యలను మీరు విశ్లేషించుకోవాలి. ఏ విషయంలో అయినా భయపడుతుంటే, వెనక్కి తగ్గుతుంటే.. నిజంగా దానికి అలా ఆలోచించడం కరెక్టేనా అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏ అంశంలో అయినా మిమ్మల్ని మీరు తక్కువ చేసుకొని ఆలోచించడం మానేయాలి. ఎప్పుడూ మీతో మీరు పాజిటివ్ టాక్ చేయాలి. ఏదైనా సాధించగలమే నమ్మకాన్ని మీ మెదడులో నింపేయాలి. దీంతో ఆత్మన్యూనత భావం చాలా తగ్గుతుంది. వచ్చిన అవకాశాలను ముందుకు వచ్చి అందిపుచ్చుకొని జీవితంలో ఎదిగే ఛాన్స్ పెరుగుతుంది.పోల్చుకోవద్దు.. ఎదుటివారిలా ఉండాలనుకోవద్దుజీవితంలో ఎప్పుడూ ఎదుటివారితో మనల్ని పోల్చుకోకూడదు. ఎందుకంటే ప్రతీ వ్యక్తి పరిస్థితులు విభిన్నంగా ఉంటాయి. అవసరమైతే స్ఫూర్తిగా తీసుకోవాలే తప్ప.. పోల్చుకుంటూ తక్కువగా ఫీల్ అవకూడదు. మీరు చేయాల్సిన పనిపైనే పూర్తిగా ఫోకస్ పెట్టాలి. అలాగే, ఎప్పుడు ఎదుటి వారిలో ఉండాలని ప్రయత్నించకూడదు. దీనివల్ల కూడా ఆత్మన్యూనత భావం ఏర్పడుతుంది. మీ శైలిలో మీరు ముందుకు సాగుతూ మెరుగవుతూ ఉండాలి. ఏదైనా ఛాన్స్ వస్తే గతంలో జరిగిన విషయాలను గుర్తు తెచ్చుకొని భయపడకుండా ఒడిసిపట్టుకోవాలి.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్

శంకర్‌పల్లి: నవంబర్ 20: (వార్త మిర్రర్): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా

ఉండాలని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోల్పోతున్నారన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదని తెలిపారు. పాఠశాలలో ర్యాగింగ్ చేయరాదని హెచ్చరించారు. ఎస్ఐ సుందరయ్య మాట్లాడుతూ యువత దురలవాట్లకు లోనుకాకుండా పట్టుదలతో చదవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి CMRF చెక్కు అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి

వార్తా మిర్రర్ మోత్కూరు నవంబర్ 20మోత్కూర్.... ఇటీవల అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి నిధుల కొరకు అప్లై చేయుట కొరకై కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్ ని సంప్రదించగావెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి స్థానిక లిప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మరియు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ ద్వారా అప్లై చేయగా మంజూరైన చెక్కును ఈ రోజు జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు నిలిగొండ సైదులు కి 37,500 చెక్కును అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు లింగాల జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ పురుగుల వెంకన్న,%ాదీజ% విభాగం మండల అధ్యక్షుడు కారుపోతుల శ్రీనివాస్,మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ దేవరపల్లి రంగా రెడ్డి %వీణ%. సమీర్,గడ్డం లక్ష్మయ్య,మాజీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మెంట నగేష్,కొల రాములు,చిర్రాబోయిన కొమురయ్య, గొలుసులు దుర్గయ్య,గణగాని నర్సింహ,బీసు రాహుల్,నిలిగొండ శేఖర్, మసూరం వెంకన్న అనీఫ్, అన్నెపు నర్సింహ,గొలుసుల నర్సింహ,పేరంబదుర్ సునీల్, వల్లెపు వెంకటేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు



## కొండమల్లేపల్లి నాన్ గెజిటెడ్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

### నూతన అధ్యక్షులు కత్తుల మనోజ్ ప్రదీప్

### కార్యదర్శిగా ప్రవీణ్, కోశాధికారిగా వేణు నియామకం

కొండ మల్లేపల్లి నవంబర్ 20 వార్త మిర్రర్

యూనియన్ హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని హక్కుల పరంగా నాన్ గేజిటెడ్ ఉద్యోగులకు అండగా ఉంటానని నూతన అధ్యక్షుడు కత్తుల మనోజ్ ప్రదీప్ అన్నారు. కొండమల్లేపల్లి పరిధిలో చింతపల్లి కార్యాలయంలో టీఎన్జీవోఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, జిల్లా కార్యదర్శి బేజాల శేఖర్ రెడ్డి, కోశాధికారి మేడి జయరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికలలో కొండమల్లేపల్లి యూనిట్ నాన్ గెజిటెడ్ యూనియన్ అధ్యక్షులుగా కత్తుల మనోజ్ ప్రదీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యదర్శిగా టి.ప్రవీణ్, కోశాధికారిగా వేణు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అన్ని తాలుకా పరిధిలో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అందులో భాగంగానే కొండమల్లేపల్లి యూనిట్ లో ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా యూనియన్ పటిష్టం చేసేందుకు ఈ ఎన్నికలు దోహదపడతాయని వారన్నారు. రాబోవు రోజులలో హక్కుల కోసం యూనిట్ ఎంతో పోరాడాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కార్యవర్గ సభ్యులను జిల్లా సభ్యులు వారిని పూలమాల, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనిట్ సభ్యులు వైస్ ప్రెసిడెంట్ దశరథ, నారాయణరావు, టి ఎన్ జి ఓ ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ.లక్ష్మయ్య, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రణదేవ్, సత్యనారాయణ, మిర్యాలగూడ సెక్రటరీ మధుసూదనా చారి, స్వామి, శ్రీను, దుర్గయ్య, ఆనంద్ రెడ్డి,గోపాల్ రెడ్డి,నిర్మల,అరుణ జ్యోతి, చంద్రిక, సందీప్, సోహెల్,వెంకటేశ్వర్లు,రవి తదితరులు పాల్గొన్నారు.